మంత్రి కోమటిరెడ్డి పరామర్శ

సాయిలును పరామర్శిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, ఫిబ్రవరి 16 : మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త కళ్లెం ధర్మలీల తండ్రి కళ్లెం సాయిలు అనారోగ్యంతో బాధపడుతుండగా.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆదివారం పరామర్శించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమకు సమాచారం ఇవ్వాలని, కుటుంబానికి తాను అండగా ఉంటానని, అధైర్య పడవద్దని మంత్రి భరోసా కల్పించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పున్న జగన్‌మోహన్, పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్, నాయకులు గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేశం, ఎండీ అక్రం, బత్తుల నవీన్, రామిని రమేశ్ ఉన్నారు.

కాంగ్రెస్ అంటేనే స్కామ్‌లు, భూ దందాలు

- బీసీ కుల గణన ఒక డ్రామా : మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 16 : కాంగ్రెస్ అంటేనే స్కామ్‌లు, భూ దందాలు, లంచాలు అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన ఒక డ్రామాకు తెర తీసిందని, చిత్తశుద్ధి ఉంటే చట్టబద్ధమైన సంస్థలతో సర్వే చేసి అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్టలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు గతంలో 56 శాతం ఉంటే ఇప్పుడు 46 శాతానికి ఎందుకు తగ్గిందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పాలన్నారు. రేవంత్‌రెడ్డి డబ్బు సంచులతో ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల చుట్టూ తిరుగుతున్నాడని ఆరోపించారు. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఏ ఒక్క సమస్యా తీర్చలేదని, టీచర్ల సమస్యలు, డీఏ విడుదల చేయలేదని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్ ఇవ్వడం లేదన్నారు. ఏడాది కాలంలోనే కాంగ్రెస్‌ను బొంద పెట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. ట్రిపుల్ ఆర్ భూ సేకరణలో రూ.కోటి ఉన్న భూములకు రూ.10 లక్షలు మాత్రమే ఇచ్చి రైతులను కన్నీటిలో ముంచుతున్నారన్నారు. కలెక్టర్లకు పూర్తి అధికారాలిచ్చి మార్కెట్ ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ రైలును విస్తరిస్తున్నదని చెప్పారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్, ఎమ్మెల్సీ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు పాశం భాస్కర్, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, రవీందర్, రచ్చ శ్రీనివాస్, మహేందర్, అచ్చయ్య, ప్రవీణ్, మహేశ్వరి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్ ఓసీ అందజేత


ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, ఫిబ్రవరి 16 : మండలంలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన గొలను కొండ పుల్లయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతని వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన 2.50లక్షల ఎల్ ఓసీని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో తన నివాసం వద్ద ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో బొడిగ నర్సింహ, గొలనుకొండ ప్రభాకర్, గొలనుకొండ వంశీ పాల్గొన్నారు.

గ్లోబల్ ఎక్స్‌పోలో మెరిసిన పోచంపల్లి ఇక్కత్

భారతదేశ పటంతో నేసిన డబుల్ ఇక్కత్ వస్త్రాన్ని ప్రదర్శిస్తున్న చేనేత కళాకారుడు బాలయ్య

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 16 : న్యూఢిల్లీలో నిర్వహించిన భారత్ టెక్స్ 2025 సందర్భంగా గ్లోబల్ టెక్స్‌టైల్ ఎక్స్‌పోలో చేనేత వస్త్రాల ప్రదర్శన అందరినీ అలరించింది. ఇందులో భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన చేనేత కళాకారుడు బోగ బాలయ్య, అసిస్టెంట్ గంజి విజయ్‌కుమార్‌తో కలిసి మగ్గంపై తయారుచేసిన పది వేల రంగులతో కలిగిన జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ ఎక్స్‌పోలో పోచంపల్లి డబుల్ ఇక్కత్ గురించి వివరించేందుకు మగ్గం లైవ్ డెమోలో ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పోచంపల్లి డబుల్ ఇక్కత్ ప్రదర్శనకు తనకు అవకాశం కలిగినందుకు చాలా సంతోషంగా ఉందని బాలయ్య అన్నారు. ఎక్స్‌పో సందర్శించిన పలు దేశాల ప్రతినిధులు పోచంపల్లి డబుల్ ఇక్కత్‌కు ఖండాంతర ప్రాచుర్యం లభించిందన్నారు. చేనేత వస్త్రాలకు అంతర్జాతీయంగా ఉన్న గుర్తింపు, ప్రాముఖ్యత, డిజైన్లు, నాణ్యతను తెలుసుకొని విదేశీయులు ప్రశంసించారు.

వాగులో జారి పడిన దంపతులు

- కాపాడిన పోలీసులు

వాగులో పడిన వారిని పైకి తీసుకొచ్చి సపర్యలు చేస్తున్న పోలీస్ సిబ్బంది

ఆలేరు రూరల్, ఫిబ్రవరి 16 : మండలంలోని కొలనుపాకలో ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్ద వాగు ప్రవాహంలో బైక్‌పై వెళ్తున్న దంపతులు జారిపడ్డారు. అక్కడున్న గ్రామానికి చెందిన యువకులు, పోలీసులు గమనించి బయటికి తీశారు. మండలంలోని నెమిల గ్రామానికి చెందిన దంపతులు ఆలేరు నుంచి కొలనుపాక మీదుగా తమ గ్రామానికి ద్విచక్ర వాహనంపై ఆదివారం వెళ్తున్నారు. కొలనుపాక పెద్ద వాగుపై నీళ్లు ప్రవహిస్తున్నా అలాగే పోవడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి వాగులో పడిపోయారు. గ్రామానికి చెందిన యువకులు, పోలీసులు వారిని కాపాడి ఆలేరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వాగు దాటుతూ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం లేదని పలువురు పేర్కొంటున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మోత్కూరు : బుజిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

మోత్కూరు, ఫిబ్రవరి 16 : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000 – 2001 బ్యాచ్‌కు చెందిన ఏడో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎన్.వెంకన్న, ఆర్.నరేశ్, కె.కృష్ణ, ఎం.ఉపేందర్‌రెడ్డి, ఆర్.మధు, మమత, గౌతమి, పుణ్యవతి, కవిత పాల్గొన్నారు.

రామన్నపేట : విజ్ఞానవర్ధిని హైస్కూల్ 2009–2010 సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఆదివారం రామన్నపేటలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఉపాధ్యాయులు గోటూరి సురేశ్, బేతోజు సత్తయ్య, ముబషీర్, స్వామి, రామచంద్రం, కృష్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

కంటి వైద్య శిబిరంలో మహిళకు కళ్లద్దాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

గుండాల, ఫిబ్రవరి 16 : శంకర నేత్రాలయ మేసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని గంగాపురం గ్రామంలో గార్లపాటి సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఈ నెల 16నుంచి 26వరకు మాదాడి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఐలయ్య మాట్లాడుతూ శరీరంలోని అన్ని అవయవాల్లో కళ్లు చాలా ముఖ్యమైనవన్నారు. ఎంతో మందికి డబ్బు ఉంటుంది కానీ.. సేవ చేయాలనే ఆలోచన ఉండదని, మాదాడి కుటుంబ సభ్యులు లక్షల రూపాయల ఖర్చు చేసి అత్యాధునిక సదుపాయాలతో కంటి పరీక్షలు చేసి ఉచితంగా కళ్లద్దాలు, కంటి ఆపరేషన్లు చేయించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. అనంతరం పలువురికి ఉచితంగా కళ్లద్దాలను అందజేశారు. అత్యాధునిక రెండు బస్సుల్లో ఆపరేషన్ థియేటర్, కంటి పరీక్షలకు ఆధునిక మెషిన్లు ఉపయోగిస్తుండటం, భోజన సదుపాయం కల్పిస్తుండటంతో కంటి వైద్య శిబిరానికి వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ కోలుకొండ యాదగిరి, మాజీ సర్పంచులు దార సైదులు, ఏలూరి రాంరెడ్డి, నాయకులు యాదగిరిగౌడ్, ధశరథ గుప్తా, రవికుమార్, నారాయణగౌడ్, నాగరాజు పాల్గొన్నారు.

పేదలందరికీ ఆత్మీయ భరోసా అందజేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి

కొండగడపలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

మోత్కూరు, ఫిబ్రవరి 16 : ఉపాధి హామీ జాబ్ కార్డుతో సంబంధం లేకుండా పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పేదల ఆర్థిక పరిస్థితులపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి లేని ప్రతి కుటుంబానికీ రూ.12వేలు ఇస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రకటించిందన్నారు. అధికారం చేపట్టాక ఈజీఎస్ జాబ్ కార్డుకు, పనికి లింకు పెట్టడం సబబు కాదని పేర్కొన్నారు. గ్రామాల్లో జాబ్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుంటే పట్టించుకోవడం లేదని తెలిపారు. కొద్దో గొప్పో భూమి ఉంటే ఆత్మీయ భరోసా కూడా ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల హామీ మేరకు ప్రతి పేదకు ఆత్మీయ భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ నర్సయ్య, లెంకల యాదగిరి, సీహెచ్ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి : ఏఐకేఎంఎస్

మహాధర్నా పోస్టర్ విడుదల చేస్తున్న అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్, నాయకులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 16 : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని ధర్మారెడ్డిగూడెం, బాహుపేట గ్రామాల్లో మహాధర్నా పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14నెలలు అయినా హామీలను నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు మామిడాల బాలమల్లేశం, ప్రవీణ్, తలారి వెంకటేశ్, క్రాంతి, మామిడాల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజయ్య

మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజయ్య

ఆలేరు రూరల్, ఫిబ్రవరి 16 : రైతుల రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజయ్య అన్నారు. మండలంలోని కొల్లూరులో ఆదివారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రైతు భరోసా అందించి సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. ఆలేరు నియోజకవర్గంలోని గంధమల్ల చెరువును రిజర్వాయర్‌గా మార్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14నెలలు అయినా హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్, నాయకులు తెడ్డు ఆంజనేయులు, కొమురయ్య, చౌడబోయిన కనకయ్య, నిర్మల, అరుణ పాల్గొన్నారు.

'ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం'

కొలనుపాకలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆలేరు రూరల్, ఫిబ్రవరి 16 : ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు అన్నారు. హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14నెలలు అయినా హామీలను నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు మామిడాల బాలమల్లేశం, ప్రవీణ్, తలారి వెంకటేశ్, క్రాంతి, మామిడాల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ సెంటర్లు వెలవెల

ఆత్మకూరు(ఎం)లో గిరాకీ లేక వెలవెలబోతున్న చికెన్ సెంటర్

భూదాన్ పోచంపల్లిలో మటన్ కోసం వేచి ఉన్న జనం

ఆత్మకూరు(ఎం)/ భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 16 : బర్డ్‌ఫ్లూ వైరస్ భయంతో గిరాకీ లేక చికెన్ సెంటర్లు వెలవెలబోతున్నాయి. ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలో 10 చికెన్ సెంటర్లు ఉండగా.. గతంలో ప్రతి ఆదివారం 15క్వింటాళ్ల చికెన్ అమ్ముడుపోయేది. ఈ ఆదివారం 2క్వింటాళ్లు మాత్రమే అమ్ముడుపోయిందని నిర్వాహకులు తెలిపారు. బర్డ్‌ఫ్లూ భయంతో ప్రజలు చికెన్ తినడం మానేసి మటన్, చేపల వైపు మొగ్గుచూపుతున్నారు. దాంతో మటన్, చేపలకు గిరాకీ పెరిగిపోయింది.

మటన్ ధర ఎక్కువగా ఉన్నా భూదాన్ పోచంపల్లిలో మటన్ షాపుల వద్ద వినియోగదారులు బారులుదీరారు.

అరుణోదయ యువజన సంఘం అధ్యక్షుడిగా స్వామి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 16 : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో అరుణోదయ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండమడుగు స్వామి, ఉపాధ్యక్షుడిగా కొండమడుగు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా కొండమడుగు బాలకృష్ణ, సహాయ కార్యదర్శిగా కొండమడుగు నర్సింహ, కోశాధికారిగా కొండమడుగు రమేశ్, సాంస్కృతిక కార్యదర్శిగా కొండమడుగు ప్రవీణ్, క్రీడల కార్యదర్శిగా పోతగల కిషన్, కార్యవర్గ సభ్యులుగా పోతగల మహేశ్, కొండమడుగు నవీన్, కొండమడుగు శేఖర్, లింగస్వామి, శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

మట్టి రోడ్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 16 : వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు దారులు ఏర్పాటు కోసం దరఖాస్తులు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి రోడ్డు కోసం గ్రామపంచాయతీ కార్యాలయంలో మార్చి 31వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్‌ను జత చేసి దరఖాస్తు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కులగణనలో పాల్గొనని వారికి మరోసారి సర్వే

మోటకొండూర్, ఫిబ్రవరి 16 : ప్రభుత్వం తొలిసారి చేపట్టిన కులగణనలో వివిధ కారణాలతో పాల్గొనని వారి కోసం ప్రభుత్వం మరోసారి సర్వే నిర్వహిస్తుందని ఎంపీడీఓ ఇందిర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16నుంచి 28వరకు సర్వే నిర్వహిస్తామని పేర్కొన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 040–21111111 ద్వారా పేరు నమోదు చేసుకుంటే ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తామని తెలిపారు.

రాయగిరి యాదవ సంఘం నూతన కార్యవర్గం

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 16 : పట్టణ పరిధిలోని రాయగిరి యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మచ్చ రాజుయాదవ్, ఉపాధ్యక్షులుగా మేడబోయిన మల్లేశ్‌యాదవ్, కొత్త సాయియాదవ్, ప్రధాన కార్యదర్శిగా అవుశెట్టి నవీన్‌యాదవ్, కోశాధికారులుగా అవుశెట్టి మల్లేశ్‌యాదవ్, శ్రీపతి నర్సింహయాదవ్, కార్యదర్శులుగా పోలమేని వెంకటేశ్, సంగి శ్రీశైలం, కార్యవర్గ సభ్యులుగా దశరథ, శ్రీశైలం, బాలకృష్ణ, కృష్ణ, సతీశ్, జహంగీర్, కమలాకర్, వెంకటేశ్ ఎన్నికయ్యారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మోత్కూరు, ఫిబ్రవరి 16 : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపకు చెందిన శ్యాంశెట్టి కృష్ణమూర్తి కుటుంబానికి చెందిన నలుగురు గత నెలలో షిరిడీ వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, వ్యాపారవేత్త ఎగమాటి రాంరెడ్డి ఆదివారం కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఎండీ సమీర్, నాయకులు కస్తూరి వీరస్వామి, ఎర్రవెల్లి యాదయ్య, కెమిడి సైదులు, కారుపోతుల వెంకన్న, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

రాజాపేట : మాజీ సీఎం కేసీఆర్‌తో సట్టు తిరుమలేశ్

బీబీనగర్ : ఫామ్ హౌజ్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన సోము రమేశ్

ఆత్మకూరు(ఎం) : మాజీ సీఎం కేసీఆర్‌తో మహేశ్

అడ్డగూడూరు : కేసీఆర్‌తో రాజు

రాజాపేట/ ఆత్మకూరు (ఎం)/ అడ్డగూడూరు/ బీబీనగర్, ఫిబ్రవరి 16 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆ పార్టీ రాజాపేట మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు వెలిమినేటి మహేశ్, బీఆర్ఎస్‌వీ అడ్డగూడూరు మండల నాయకుడు మేడబోయిన రాజు యాదవ్, బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు సోము రమేశ్ వేర్వేరుగా మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కేసీఆర్ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 16 : రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకల్లో భాగంగా ఉదయం 8గంటలకు కలెక్టర్ కార్యాలయం వద్ద కేట్ కటింగ్, 8:30కు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ, 10 గంటలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయుష్షు హోమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్, జడ్పీ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

గ్రామగ్రామాన కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలి

ఆత్మకూరు(ఎం) : మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పార్టీ శ్రేణులకు సూచించారు.

మండల కేంద్రంలో నిర్వహించే వేడుకలకు అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా నేడు గుట్టలో పూజలు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 16 : రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. సోమవారం ఉదయం 6గంటలకు స్వామివారి పాదాల వద్ద నుంచి గిరిప్రదక్షిణ ప్రారంభిస్తారని తెలిపారు. శ్రీవారి మెట్ల మార్గం గుండా కొండపైకి వెళ్లి స్వామివారిని దర్శించుకుని కేసీఆర్ పేరిట పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజాభిషేకంతో పాటు పలు పూజల్లో పాల్గొని కేసీఆర్ పేరిటి సంకల్పం చేపట్టనున్నట్లు వెల్లడించారు. కొండ కింద స్వామివారి వైకుంఠ ద్వారం వద్ద భారీ కేక్‌ను కటింగ్ చేయనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట దేవస్థానాన్ని మహాద్భుతంగా తీర్చిదిద్దిన కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారిని వేడుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ శంకరయ్య

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ శంకరయ్య

ఆలేరు టౌన్, ఫిబ్రవరి 16 : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ నాయకుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఒక్కడుగా బయల్దేరి కోట్ల మంది ప్రజలను మేలుకొల్పి రాష్ట్రాన్ని సాధించిన యోధుడు కేసీఆర్ అన్నారు. పట్టణంలోని వివేకానంద చౌరస్తా సమీపంలోని ఆటో అడ్డా వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు కేక్ కట్ చేయడం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్